

మహిళతో కలిసి బతుకమ్మను ఎత్తుకొని వస్తున్న ఎమ్మెల్సీ కవిత



మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్సీ కవిత



కవిత తలపై బతుకమ్మను పెడుతున్న ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా



డప్పు కళాకారులతో కవిత సెల్ఫీ..



# ఇందూరు పూలవనం

- జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు
- ఉత్సాహంగా పాల్గొన్న నగర మహిళలు
- వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ కవిత

ఖలీల్‌వాడి, అక్టోబర్ 20: తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో ఇందూరు వాకిళ్లన్నీ పూదోటలయ్యాయి. భారత జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను నగర ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇండ్ల వద్ద అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు శోభాయాత్రగా మినీ ట్యాంక్‌బండ్ వద్దకు తరలివచ్చారు. బృందాలుగా పాటలు పాడుతూ లయబద్ధంగా బతుకమ్మ ఆడారు. వేడుకలకు ముఖ్య అతిథిగా జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత హాజరై సందడి చేశారు. మహిళలతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడిపాడారు.

**మన సంస్కృతిని భావి తరాలకు అందించాలి: కవిత**

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. మరుగున పడుతున్న తెలంగాణ సంస్కృతికి జాగృతి ఆధ్వర్యంలో ఊపిరి పోశామన్నారు. బతుకమ్మ సంబురాలను అన్ని దేశాల్లో నిర్వహించుకునేలా విశ్వవ్యాప్తం చేశామన్నారు. మన సంప్రదాయాలను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని తెలిపారు. ఇందుకోసం పండుగలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆడబిడ్డ సంబురంగా జరుపుకొనే బతుకమ్మ పండుగ సందర్భంగా ఏటా సీఎం కేసీఆర్ చీరలను కానుకగా అందిస్తున్నారని గుర్తుచేశారు. పూలు, ప్రకృతిని పూజించే మన సంస్కృతి ఎంతో గొప్పదని, తంగేడు పువ్వును రాష్ట్ర పుష్పంగా గుర్తించడం గర్వకారణమన్నారు. బతుకమ్మను బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నదని తెలిపారు. వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా, మేయర్ నీతూ కిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, విశాలినీరెడ్డి, అపర్ణ, సునీత, మంజులాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్‌గుప్తా గెలుపు ఖాయం

- భారీ మెజారిటీ కోసం కష్టపడాలి
- బీఆర్ఎస్ సైనికులుగా మనం చేస్తున్న పనులన్నీ ప్రజలకు చెప్పుకోవాలి
- అర్బన్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత



బీఆర్ఎస్ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గణేశ్ గుప్తాను గెలిపించాలని కోరుతున్న నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ కవిత



సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 20 : అర్బన్‌లో అన్ని అర్హతలున్న నాయకుడు బిగాల గణేశ్‌గుప్తా అని నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ కవిత అన్నారు. కేసీఆర్ ఇన్నిసార్లు అవకాశం ఇచ్చారంటే విజయం ఖాయమని తెలుస్తున్నదని, ఇక మెజారిటీ కోసమే మనం పని చేయాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలకు శుక్రవారం దిశానిర్దేశం చేశారు. ప్రజలు మాటలను నమ్మరని, చేతలనే నమ్ముతారని తెలిపారు. హన్మంతుడి గుడిలేని ఊరులేదని, కేసీఆర్ పథకం అందని ఇల్లు లేదని అన్నారు. కేసీఆర్ సైనికులుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు చెప్పాలన్నారు. ప్రతి ఇంటి తలుపు.. ప్రతి గుండెనూ తట్టాలని సూచించారు. మహిళలు, విద్యార్థులు, సంఘాలు, యువతతో ఎలా మాట్లడాలో, ప్రతి డివిజన్‌లో తిరిగేందుకు కార్యాచరణను రూపొందిచామని వెల్లడించారు. అవతలి పార్టీవారు విమర్శిస్తే గట్టిగా జవాబు చెప్పాలన్నారు. డివిజన్ ఇన్‌చార్జిలు, కార్పొరేటర్లు కష్టపడాలని, ఏ డివిజన్‌లోనూ ఓట్లు తగ్గవద్దని అన్నారు. ఎన్నికలంటే ఇంటి పెండ్లిలాగా అందరిదగ్గరికీ వెళ్లి ఓటేయ్యాలంటూ చెప్పాలన్నారు. తెలంగాణతో కాంగ్రెస్‌కు ఎన్నికల బంధమేనని, బీఆర్ఎస్‌ది మాత్రం పేగుబంధమని అన్నారు. పేగు బంధాన్ని తెలంగాణ ప్రజలు కచ్చితంగా ఆదరిస్తారని కవిత ధీమా వ్యక్తం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేయాలనుకుంటున్న ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలన్నారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్రలో కలిపింది నెహ్రూ అని, 1969లో ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన వారిపై ఇందిరాగాంధీ కాల్పులు జరిపించడంతో 369 మంది అమరులాయ్యారని గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎం అంజయ్యను హైదరాబాద్ విమానాశ్రయంలో రాజీవ్‌గాంధీ అవమానించి తెలంగాణ ఆత్మగౌరవన్ని దెబ్బతీశారని తెలిపారు. 2009లో సోనియాగాంధీ తెలంగాణ ప్రకటనను వెనక్కి తీసుకోవడంతో వందలాంది మంది ఆత్మబలిదానం చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇవన్నీ ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే గణేశ్ గుప్తా మాట్లాడుతూ.. అర్బన్ ఎన్నికల ఇన్‌చార్జిగా కవితక్క ఉండడం మనకు కొండంత అండ అని అన్నారు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను కార్యకర్తలకు వివరించారు. సమావేశంలో నగర మేయర్ దండు నీతూకిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, రెడ్కో మాజీ చైర్మన్ ఎస్ఏ అలీం, బీఆర్ఎస్ నగర అధ్యక్ష, కార్యదర్శులు సిర్ప రాజు, ఎనుగందుల మురళి, సుజిత్‌సింగ్ ఠాకూర్, సూదం రవిచందర్, సత్యప్రకాశ్, మజాజ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

